స్వయంచోదక, మార్గనిర్దేశక ఆయుధ వ్యవస్థ

క్షిపణులు

- క్షిపణి అనేది స్వయంచోదక, కచ్చితంగా లక్ష్యాన్ని ఛేదించేందుకు అవసరమైన మార్గనిర్దేశక వ్యవస్థ కలిగిన ఒక ఆయుధ వ్యవస్థ. రాకెట్ (లేదా) జెట్ విమానాల ద్వారా పైకి ఎగరగలిగి పేలగల విస్ఫోట శీర్షం (వార్‌హెడ్) కలిగి ఉండేవి. శాస్త్రీయంగా విసిరి ఏ వస్తువునైనా క్షిపణిగా పరిగణించవచ్చు. క్షిపణుల్లో ప్రధానంగా నాలుగు భాగాలుంటాయి.
  1. లక్ష్యం (లేదా) మార్గనిర్దేశక వ్యవస్థ
  2. చోదక వ్యవస్థ
  3. ఇంజన్
  4. విస్ఫోట శీర్షం
- యుద్ధ అవసరాలకు మొదటిసారి రెండో ప్రపంచ యుద్ధ సమయంలో నాజీలు క్షిపణులను తయారుచేశారు.

ఉదా. వి1, వి2 – ఫ్లయింగ్ బాంబులు

- చాలా పద్ధతుల్లో క్షిపణులను మార్గనిర్దేశం చేయవచ్చు. వీటికి లేజర్లు, పరారుణ తరంగాలు, రేడియో తరంగాలను వినియోగించవచ్చు. దీన్ని క్షిపణిని ప్రయోగించిన స్థానం నుంచి (లేదా) క్షిపణుల్లోనే అమర్చి (లేదా) వేరొకచోట నుంచి కంప్యూటర్ల సహాయంతో నిర్దేశనం చేయవచ్చు.

క్షిపణుల రకాలు

- క్షిపణులను అవి ఛేదించే లక్ష్యాలు, ప్రయోగించే వేదికను అనుసరించి వర్గీకరించవచ్చు. ప్రయోగించే ఉద్దేశాన్ని బట్టి క్షిపణుల రకాలు
- ఉపరితలం – ఉపరితలం క్షిపణులు

ఉదా. పృథ్వీ, శౌర్య

- గగనతలం – ఉపరితలం క్షిపణులు

ఉదా. బ్రహ్మోస్, హెలీనా

- ఉపరితలం–గగనతలం క్షిపణులు

ఉదా. త్రిశూల్, ఆకాశ్

- గగనతలం–గగనతలం క్షిపణులు

ఉదా. Astra Mk 1

బాలిస్టిక్ క్షిపణులు

- ఇవి ప్రయోగించిన తరువాత ఒక నిర్ణీత ఎత్తును చేరే వరకు నియంత్రించబడి, నిర్దేశించిన నిర్ణీత ఎత్తును చేరిన తరువాత లక్ష్యాల వైపునకు భూగురుత్వాకర్షణ బలం ఆధారంగా ప్రయాణించి నాశనం చేసే క్షిపణులు. ఇవి రాకెట్ లాగా గాల్లో పైకి ప్రయాణించి, నిర్ణీత ఎత్తు చేరిన తర్వాత లక్ష్యాలవైపునకు స్వేచ్ఛాపతన వస్తువులా ప్రయాణించి వాటిని నాశనం చేస్తాయి.
- ఖండాంతర బాలిస్టిక్ క్షిపణుల పథాన్ని కింది విధంగా వర్గీకరించవచ్చు.

(ఎ) నియంత్రిత ప్రయాణ పథం/మార్గం
(బి) శక్తిమంతమైన చోదక/ఎగిరే దశ
(సి) భూ వాతావరణంలోకి తిరిగి ప్రవేశించే దశ

- చాలా వరకు బాలిస్టిక్ క్షిపణులు భూ వాతావరణంలోనే ప్రయాణిస్తాయి. వాటిని ఖండాంతర బాలిస్టిక్ క్షిపణులు మొదటి రెండు దశలనే కలిగి ఉంటాయి.
- భూవాతావరణంలోకి తిరిగి ప్రవేశించే దశ/పునః ప్రవేశ దశ. క్షిపణి చేరే నిర్దిష్ట ఎత్తు/గరిష్ఠ ఎత్తు నుంచి ప్రారంభమవుతుంది. ఇక్కడి నుంచి భూగురుత్వాకర్షణ దాన్ని వాతావరణం నుంచి భూమివైపునకు లాగుతుంది.
- ప్రపంచ వ్యాప్తంగా ఉపయోగించే బాలిస్టిక్ క్షిపణులు ఉపయోగం, వాటి పరిధిని బట్టి మారుతాయి.
- పరిధి ఆధారంగా బాలిస్టిక్ క్షిపణులను పలు రకాలుగా వర్గీకరించారు.

1. **వ్యూహాత్మక క్షిపణులు – ఈ రకమైన బాలిస్టిక్ క్షిపణుల పరిధి 150 కి.మీ నుంచి 300 కి.మీ ఉంటుంది. కొన్ని వ్యూహాత్మక బాలిస్టిక్ క్షిపణులను పట్టికలో పొందుపరచడమైంది.**

క్షిపణి పేరు	పరిధి	దేశం
శౌర్య	750–1999	భారత్
ప్రహార్	150	భారత్
నజర్/హతాఫ్	60	పాకిస్థాన్
అబ్దాలీ/హతాఫ్	180	పాకిస్థాన్
హతాఫ్–1	100	పాకిస్థాన్
ఘజ్నవీ	290	పాకిస్థాన్

- ఈ రకమైన క్షిపణులను సాధారణంగా సరిహద్దు వెంబడి మోహరించిన లక్ష్యాలవైపు ప్రయోగించారు.
- వ్యూహాత్మక క్షిపణులను రవాణా చేయడం, విపత్కర సమయాల్లో ప్రయోగించడం కూడా సులభమే సరిహద్దు వెంబడి మోహరించిన శత్రు శిబిరాలు, ఆయుధ వ్యవస్థలు, ఇతర లక్ష్యాలపైకి సంప్రదాయ పేలుడు సామగ్రిని, రసాయనిక, జీవసంబంధ ఆయుధాలను అదే విధంగా అణ్వాయుధాలను ప్రయోగించవచ్చు.
- సాధారణంగా ఈ రకమైన క్షిపణులు సంప్రదాయక క్షిపణులు, దీర్ఘశ్రేణి క్షిపణులకు మధ్య ఉండే అంతరాన్ని పూడ్చగలిగేలా ఉంటాయి.

2. థియేటర్ బాలిస్టిక్ క్షిపణులు– ఈ క్షిపణుల పరిధి 300 కి.మీ నుంచి 3500 కి.మీ వరకు ఉంటుంది. ఈ క్షిపణిని మరో రెండు రకాలుగా వర్గీకరించారు.

ఎ. స్వల్పశ్రేణి బాలిస్టిక్ క్షిపణులు – వీటి పరిధి 300 కి.మీ నుంచి 1000 కి.మీ ఉంటుంది.

ఉదా. పృథ్వీ–I, II, III ; షహీద్– I, II

బి. మధ్యశ్రేణి బాలిస్టిక్ క్షిపణులు – వీటి పరిధి 1000 కి.మీ నుంచి 3500 కి.మీ

ఉదా. అగ్ని–1, 2 షాహీన్– 2, 3 ఘోరీ–1, 2

3. దీర్ఘశ్రేణి బాలిస్టిక్ క్షిపణులు – ఇంటర్మీడియేట్ రేంజ్ బాలిస్టిక్ మిసైల్ (లేదా) లాంగ్ రేంజ్ బాలిస్టిక్ మిసైల్‌గా కూడా వ్యవహరించే ఈ క్షిపణుల పరిధి 3500 కి.మీ నుంచి 5500 కి.మీ

ఉదా. అగ్ని–III, అగ్ని–IV క్షిపణులను పేర్కొంటారు.

4. ఖండాంతర బాలిస్టిక్ క్షిపణులు – వీటి పరిధి 5500 కి.మీ కంటే అధికం. ఆధునిక ఖండాంతర క్షిపణుల్లో బహుళ లక్ష్యాలను ఛేదించగలిగే పునఃప్రవేశ వాహన పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేశారు. ఫలితంగా ఒకే క్షిపణిలో వేర్వేరు వార్‌హెడ్లను అమర్చి విభిన్న లక్ష్యాలను ఒకేసారి ఛేదించవచ్చు.

ఉదా. అగ్ని–V, అమెరికాకు చెందిన Minuteman–III క్షిపణి

5. జలాంతర్గ బాలిస్టిక్ క్షిపణులు – వీటిని జలాంతర్గాముల నుంచి ప్రయోగిస్తారు. ఉదా. భారతదేశానికి చెందిన సాగరిక, కె–4 క్షిపణులు, ఉత్తర కొరియాకు చెందిన కెఎన్–11, చైనాకు చెందిన జేఎల్–1 మొదలైనవి.

- స్వల్ప, మధ్యశ్రేణి క్షిపణులను థియేటర్ బాలిస్టిక్ క్షిపణులుగా పరిగణిస్తారు. ముఖ్యమైన ఖండాంతర బాలిస్టిక్ క్షిపణులను అభివృద్ధి చేయడానికి 1970లో ప్రారంభించబడ్డాయి.
- ఈ ప్రాజెక్ట్‌ల పరిశోధనల ఫలితంగా పృథ్వీ వంటి క్షిపణులను సమీకృత మార్గనిర్దేశక క్షిపణి అభివృద్ధి కార్యక్రమం కింద 1980 నుంచి రూపొందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విభిన్న పరిధిలు కలిగిన పృథ్వీ, అగ్ని, ఆకాశ్, త్రిశూల్, నాగ్ వంటి క్షిపణులను రూపొందిస్తున్నారు.

సమీకృత మార్గనిర్దేశక క్షిపణి అభివృద్ధి కార్యక్రమం

- భారత సైన్యంలోని మూడు విభాగాలకు అవసరమైన ఆయుధ వ్యవస్థలు, ఇతర సాంకేతికతల అభివృద్ధికి ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. ఈ కార్యక్రమం సైనిక విభాగాల ఆయుధాలను స్థానికంగానే రూపొందించి, అభివృద్ధి చేసి ఉత్పత్తి చేయడానికి ఉద్దేశించబడింది.
- త్రివిధ దళాలకు ఉపయోగపడేలా రూపొందించిన క్షిపణి త్రిశూల్. దీన్ని స్వల్ప శ్రేణి ఉపరితలం నుంచి గగనతలం క్షిపణిగా రూపొందించారు. కొన్ని సాంకేతికపరమైన సమస్యలు ఎదురైనందువల్ల దీన్ని 2007లో ఉపసంహరించారు.

తెలుగు అకాడమీ సౌజన్యంతో

గ్రూప్-డీ, ఎస్ఐ పరీక్షల ప్రత్యేకం
సైన్స్ అండ్ టెక్నాలజీ

మిలిటరీ కార్యకలాపాలు నిర్వహించే ప్రదేశాలను యుద్ధ పరిభాషలో థియేటర్‌గా వ్యవహరిస్తారు. ఈ బాలిస్టిక్ క్షిపణులు ప్రక్షేపకం లాగా పరావలయ మార్గంలో ప్రయాణిస్తాయి.

క్రూయిజ్ క్షిపణులు

- ఇవి భౌగోళిక లక్ష్యాలపై దాడి చేయడానికి కంప్యూటర్‌తో నిర్ణయించిన మార్గంలో ప్రయోగించే క్షిపణులు. వీటి ప్రయానం సాధారణంగా భూవాతావరణంలోనే దాదాపు స్థిర వేగంతో జరుగుతుంది. బాలిస్టిక్ క్షిపణుల్లాగా భూవాతావరణాన్ని దాటి ప్రయాణించవు.
- లక్ష్యాలవైపునకు, భూమికి దాదాపు సమాంతరంగా ప్రయాణించి లక్ష్యాన్ని చేరే సమయంలో నిలువుగా పైకి లేచి కొంత ఎత్తు తర్వాత భూగురుత్వాకర్షణ ఉపయోగించి లక్ష్యాలపై పడి వాటిని నాశనం చేస్తాయి. ఈ క్షిపణులు సాధారణంగా మార్గనిర్దేశక వ్యవస్థ, పేలోడ్, విమానచోదక వ్యవస్థను కలిగి ఉంటాయి. ఫ్లైట్ కంట్రోల్ కోసం వీటికి ఎయిర్‌క్రాఫ్ట్ లాగా చిన్నచిన్న రెక్కలను అమర్చుతారు. ఫలితంగా ఎగిరే సమయంలో వీటిని నియంత్రించే వీలు కలుగుతుంది.
- పేలోడ్‌గా సంప్రదాయ వార్‌హెడ్‌లనూ (లేదా) అణువార్ హెడ్‌లను అమర్చి ప్రయోగించవచ్చు. క్రూయిజ్ క్షిపణుల్లో చోదక వ్యవస్థల్లో భాగంగా జెట్ ఇంజన్ గానీ, టర్బోఫ్యాన్ ఇంజన్లను అమర్చుతారు. ఫలితంగా తక్కువ ఎత్తుల్లోనూ సబ్‌సోనిక్ వేగంతో, అధిక సామర్థ్యంతో ప్రయాణిస్తాయి.

ఉదా. భారత్, రష్యా సంయుక్తంగా అభివృద్ధి చేస్తున్న బ్రహ్మోస్–2 సూపర్‌సోనిక్ క్షిపణి

రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ

- భారతదేశంలో రక్షణ సంబంధ, సైన్యానికి అవసరమైన ఆయుధ వ్యవస్థల పరిశోధన, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు న్యూఢిల్లీ కేంద్రంగా రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థను ఏర్పాటు చేయడమైనది.
- 1958లో

1) Technical Development Establishment
2) Directorate of Technical Development and Production
3) Defence Science Organisation

సంస్థలను కలపడం ద్వారా డీఆర్‌డీవో ఉనికిలోకి వచ్చింది. ఇది భారత రక్షణ మంత్రిత్వ శాఖ ఆధీనంలో పనిచేస్తుంది.

- దేశవ్యాప్తంగా ఏర్పాటైన రక్షణ సంబంధ పరిశోధనాశాలల ద్వారా, రక్షణ సాంకేతికతల అభివృద్ధికి డీఆర్‌డీవో కృషి చేస్తుంది. ఏరోనాటిక్స్, ఆర్మమెంట్స్, ఎలక్ట్రానిక్స్, ల్యాండ్ కంబాట్ ఇంజినీరింగ్, లైఫ్ సైన్సెస్, వివిధ రక్షణ సంబంధ పదార్థాలు, క్షిపణులు, నేవల్ సిస్టమ్స్ వంటి రంగాల్లో పరిశోధన, అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించే అతిపెద్ద, అత్యున్నత సంస్థ డీఆర్‌డీవో.

- ప్రస్తుతం ఈ సంస్థలో 500 మంది శాస్త్రవేత్తలు వివిధ రక్షణ, పరిశోధన, అభివృద్ధి కార్యక్రమాల్లో పాలుపంచుకొంటుండగా వీరికి మరో 25వేల మంది శాస్త్రసాంకేతిక, సహాయ సిబ్బంది తోడ్పాటును అందిస్తున్నారు.
- డీఆర్‌డీవో తన మొదటి ప్రాజెక్ట్‌ను 1960లో ప్రారంభించింది. 'ప్రాజెక్ట్ ఇండిగో'గా వ్యవహరించే ఈ కార్యక్రమంలో ఉపరితలం నుంచి గగనతలానికి ప్రయోగించే (స్యామ్–SAM– Surface–to–Air Missile) క్షిపణులను అభివృద్ధిపరచడం ప్రారంభించారు. అయితే ఎటువంటి విజయం సాధించకుండానే ఈ కార్యక్రమాన్ని నిలిపివేశారు.
- ప్రాజెక్ట్ ఇండిగో తర్వాత పాజెక్ట్ డెవిల్, ప్రాజెక్ట్ వేలియంట్ స్వల్పశ్రేణి స్యామ్ క్షిపణులు, ఖండాంతర బాలిస్టిక్ క్షిపణులను అభివృద్ధి చేయడానికి 1970లో ప్రారంభించబడ్డాయి.
- ఈ ప్రాజెక్ట్‌ల పరిశోధనల ఫలితంగా పృథ్వీ వంటి క్షిపణులను సమీకృత మార్గనిర్దేశక క్షిపణి అభివృద్ధి కార్యక్రమం కింద 1980 నుంచి రూపొందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విభిన్న పరిధిలు కలిగిన పృథ్వీ, అగ్ని, ఆకాశ్, త్రిశూల్, నాగ్ వంటి క్షిపణులను రూపొందిస్తున్నారు.

సమీకృత మార్గనిర్దేశక క్షిపణి అభివృద్ధి కార్యక్రమం

- భారత సైన్యంలోని మూడు విభాగాలకు అవసరమైన ఆయుధ వ్యవస్థలు, ఇతర సాంకేతికతల అభివృద్ధికి ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. ఈ కార్యక్రమం సైనిక విభాగాల ఆయుధాలను స్థానికంగానే రూపొందించి, అభివృద్ధి చేసి ఉత్పత్తి చేయడానికి ఉద్దేశించబడింది.
- త్రివిధ దళాలకు ఉపయోగపడేలా రూపొందించిన క్షిపణి త్రిశూల్. దీన్ని స్వల్ప శ్రేణి ఉపరితలం నుంచి గగనతలం క్షిపణిగా రూపొందించారు. కొన్ని సాంకేతికపరమైన సమస్యలు ఎదురైనందువల్ల దీన్ని 2007లో ఉపసంహరించారు.

తెలుగు అకాడమీ సౌజన్యంతో

విద్య, ఉద్యోగ సమాచారం

ఎన్‌టీపీసీలో...

ఎన్‌టీపీసీ లిమిటెడ్‌లో స్పెషల్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ (ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ)లో భాగంగా కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 17
- **పోస్టులు:** అసిస్టెంట్ ఇంజినీర్, అసిస్టెంట్ కెమిస్ట్
- **విభాగాలు:** ఆపరేషన్, ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూన్ 25
- **వెబ్‌సైట్:** www.ntpc.co.in

హైదరాబాద్ డీఎంహెచ్‌వోలో..

హైదరాబాద్‌లోని జిల్లా వైద్య&ఆరోగ్య కార్యాలయం కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది.

- **మొత్తం ఖాళీలు:** 18
- **పోస్టులు:** మెడికల్ ఆఫీసర్ (బస్తీ దవాఖాన), మెడికల్ ఆఫీసర్ (పల్లెటివ్ కేర్ సెంటర్), సైకియాట్రిస్ట్
- అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **దరఖాస్తు:** ఆఫ్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూన్ 16
- **వెబ్‌సైట్:** www.hyderabad.telangana.gov.in.

సీజీజీలో...

సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ (సెర్ప్)లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ (సీజీజీ) నోటిఫికేషన్ విడుదల చేసింది.

- **మొత్తం ఖాళీలు:** 14
- **పోస్టులు:** డైరెక్టర్/టీమ్ లీడర్, యంగ్ ప్రొఫెషనల్, సీనియర్ మేనేజర్
- **దరఖాస్తు:** వెబ్‌సైట్‌లో
- **చివరితేదీ:** జూన్ 27
- **వెబ్‌సైట్:** https://www.cgg.gov.in

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

- పోటీ పరీక్షల, టెట్ ప్రత్యేకం: సైకాలజీ, సోషల్ స్టడీస్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

జూన్ 8 తరువాయి

'న్యాయ సమీక్ష' అధికారాన్ని ఏ కేసు సందర్భంగా సుప్రీంకోర్టు వినియోగించింది?

24. కేవలం భారతీయులకు మాత్రమే లభించే ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో ఏ ఆర్టికల్‌లో పేర్కొన్నారు?
ఎ. ఆర్టికల్స్ 15, 16, 19, 29
బి. ఆర్టికల్స్ 16, 19, 20, 21
సి. ఆర్టికల్స్ 29, 22, 23, 24
డి. ఆర్టికల్స్ 19, 25, 26, 27

25. 'రాజ్యం' నిర్వచనం గురించి రాజ్యాంగంలో ఎక్కడ వివరణ ఉన్నది? (ఎ)
ఎ. ఆర్టికల్, 12 బి. ఆర్టికల్, 13
సి. ఆర్టికల్, 18 డి. ఆర్టికల్, 22

26. 'రాజ్యం' వివరణకు సంబంధించి సరైన జవాబును గుర్తించండి?
ఎ. రాజ్యం అంటే భారత ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు
బి. రాజ్యం అంటే పార్లమెంటు, రాష్ట్ర శాసనసభలు
సి. భారత ప్రభుత్వ నియంత్రణలో ఉన్న అన్ని స్థానిక లేదా ఇతర అధికార సంస్థలను ''రాజ్యం''గా పేర్కొంటారు.
ఎ. ఎ, సి సరైనవి బి. బి, సి సరైనవి
సి. ఎ, బి, సి సరైనవి డి. ఎ, బి సరైనవి

27. సుప్రీం కోర్టు ఏ కేసు సందర్భంగా 'రాజ్యం' వివరణను స్పష్టంగా పేర్కొన్నది?
ఎ. అజయ్ హాసియా Vs ఖలీద్ ముజీబ్ కేసు
బి. DP వాద్వా Vs స్టేట్ ఆఫ్ బిహార్ కేసు
సి. సజ్జన్ సింగ్ Vs స్టేట్ ఆఫ్ రాజస్థాన్ కేసు
డి. మినర్వామిల్స్ Vs యూనియన్ ఆఫ్ ఇండియా కేసు

28. 1918లో జస్టిస్ భగవతి నేతృత్వంలోని సుప్రీం కోర్టు ధర్మాసనం అజయ్ హాసియా కేసులో రాజ్యం/ రాజ్య సంస్థకు ఇచ్చిన వివరణకు సంబంధించిన సరైన జవాబును గుర్తించండి?
ఎ. ఒక సంస్థ చేస్తున్న మొత్తం ఖర్చును రాజ్యం ఇస్తున్నప్పుడు దాన్ని రాజ్య సంస్థగా పేర్కొనవచ్చు
బి. ఒక సంస్థపై రాజ్యం పూర్తి నియంత్రణ కలిగి ఉంటే దాన్ని రాజ్యసంస్థగా పేర్కొనవచ్చు
సి. ఒక సంస్థ 'పూర్తి మూలధనపు' వాటా ప్రభుత్వం కలిగి ఉంటే దాన్ని రాజ్యం ఏజెన్సీగా పేర్కొనవచ్చు
ఎ. ఎ, బి, సి సరైనవి
బి. ఎ, బి సరైనవి
సి. ఎ, సి సరైనవి
డి. బి, సి సరైనవి

29. 'ఒక సంస్థ నిర్వహిస్తున్న కార్యకలాపాలు ప్రజాప్రాముఖ్యత కల్గి, ప్రభుత్వ కార్యకలాపాలతో సంబంధం ఉన్నప్పుడు దాన్ని కూడా రాజ్య సంస్థ' గా పేర్కొనవచ్చని సుప్రీం కోర్టు ఏ కేసు సందర్భంగా తీర్పునిచ్చింది?
ఎ. ఈశ్వరీబాయి పటేల్ Vs యూనియన్ ఆఫ్ ఇండియా కేసు
బి. SR బొమ్మై Vs యూనియన్ ఆఫ్ ఇండియా కేసు
సి. ప్రకాష్‌కదం Vs స్టేట్ ఆఫ్ ఉత్తరప్రదేశ్ కేసు
డి. అజయ్‌హాసియా Vs ఖలీద్ ముజీబ్ కేసు

30. న్యాయవ్యవస్థ కూడా రాజ్యాంగంగా పరిగణింబడుతుందని సుప్రీం కోర్టు ఏ కేసు సందర్భంగా తీర్పునిచ్చినది?
ఎ. జస్టిస్ రంగనాథ్ మిశ్రా Vs యూనియన్ ఆఫ్ ఇండియా కేసు
బి. A.R అంతూలే Vs RS నాయక్ కేసు
సి. దేవీలాల్ Vs యూనియన్ ఆఫ్ ఇండియా కేసు
డి. శంకరీ ప్రసాద్ Vs యూనియన్ ఆఫ్ ఇండియా కేసు

31. సుఖ్‌దేవ్ సింగ్ Vs భగత్‌రాం(1975) కేసులో సుప్రీంకోర్ట్ దేన్ని రాజ్యం/ రాజ్య సంస్థగా పేర్కొన్నది?
ఎ. Oil and Natural Gas Commission
బి. Industrial Financial Corporation
సి. Life Insurance Corporation
డి.. Voluntery Organisations
ఎ. ఎ, బి, సి, డి సరైనవి
బి. ఎ, బి, సి సరైనవి
సి. ఎ, సి, డి సరైనవి
డి. బి, సి, డి సరైనవి

32. పౌరుల ప్రాథమిక హక్కులను ఉల్లంఘించే ఆదేశాలను న్యాయస్థానం జారీచేయరాదని ఏ కేసు సందర్భంగా సుప్రీం కోర్టు కీలకమైన తీర్పునిచ్చింది?
ఎ. TMA పాయ్ Vs స్టేట్ ఆఫ్ కర్నాటక కేసు
బి. శంకరీ ప్రసాద్ Vs యూనియన్ ఆఫ్ ఇండియా కేసు

సి. AR అంతూలే Vs RS నాయక్ కేసు
డి. నందినీ సత్పతి Vs స్టేట్ ఆఫ్ ఒరిస్సా కేసు

33. 'ప్రాథమిక హక్కులు' అనేవి ప్రభుత్వానికి, ప్రభుత్వ రంగ సంస్థలకు వ్యతిరేకంగా లభిస్తాయి తప్ప, ప్రైవేట్ సంస్థలు, ప్రైవేట్ వ్యక్తులకు వ్యతిరేకంగా లభించవని సుప్రీం కోర్టు ఏ కేసు సందర్భంగా తీర్పునిచ్చింది?
ఎ. రాజ్‌నారాయణ్‌సింగ్ Vs ఇందిరాగాంధీ కేసు
బి. శందాసాని Vs సెంట్రల్ బ్యాంక్ కేసు
సి. మేనకాగాంధీ Vs యూనియన్ ఆఫ్ ఇండియా కేసు
డి. మినర్వామిల్స్ Vs యూనియన్ ఆఫ్ ఇండియా కేసు

34. కింద పేర్కొన్న అంశాల్లో సరైన జవాబును గుర్తించండి?
ఎ. ఆర్టికల్ 13 ప్రకారం ప్రాథమిక హక్కులకు వ్యతిరేకమైన శాసనాలు చెల్లుబాటుకావు
బి. ఆర్టికల్ 13(1) ప్రకారం రాజ్యాంగం అమల్లోకి వచ్చిన వెంటనే అంతవరకు అమల్లో ఉన్న చట్టాలతో ప్రాథమిక హక్కులకు భంగం కలిగించే నిబంధనలు ఉంటే ఆ మేరకు ఆ చట్టాలు చెల్లుబాటు కావు.
సి. ఆర్టికల్ 13(2) ప్రకారం ప్రాథమిక హక్కులను ఉల్లంఘించే విధంగా ప్రభుత్వం ఎలాంటి చట్టాలను రూపొందించరాదు
డి. ఆర్టికల్ 13(3) ప్రకారం శాసనం/ చట్టం అనే పదాన్ని నిర్వహించారు (బి)
ఎ. ఎ, బి, సి సరైనవి
బి. ఎ, బి, సి, డి సరైనవి
సి. ఎ, సి, డి సరైనవి
డి. ఎ, బి, డి సరైనవి

35. ప్రభుత్వ రూల్స్, రెగ్యులేషన్స్, నోటిఫికేషన్లు, ప్రభుత్వం గుర్తించిన చట్టబద్ధత ఉన్న ప్రజలు ఆచారవ్యవహారాలను శాసనంగా గుర్తించవచ్చని రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్ పేర్కొంటుంది?
ఎ. ఆర్టికల్ 13(1)
బి. ఆర్టికల్ 13(2)
సి. ఆర్టికల్ 13(3)
డి. ఆర్టికల్ 13(4)

36. ఆర్టికల్ 13(1) ప్రకారం శాసనం / చట్టం అంటే? (సి)
ఎ. ఆర్టికల్ 123 రాష్ట్రపతి జారీ చేసే ఆర్డినెన్స్
బి. ఆర్టికల్ 213 ప్రకారం రాష్ట్ర గవర్నర్ జారీచేసే ఆర్డినెన్స్
సి. పార్లమెంటు రూపొందించిన శాసనం
డి. రాష్ట్ర శాసనసభ రూపొందించిన శాసనం
ఎ. ఎ, బి సరైనవి
బి. సి, డి సరైనవి
సి. ఎ, బి, సి, డి సరైనవి
డి. ఎ, సి, డి సరైనవి

37. ఇందిరాగాంధీ ప్రభుత్వం రాజ్యాంగానికి ఆర్టికల్ 13(4)ను ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా చేర్చారు? (ఎ)
ఎ. 24వ రాజ్యాంగ సవరణ చట్టం, 1971
బి. 25వ రాజ్యాంగ సవరణ చట్టం, 1971
సి. 26వ రాజ్యాంగ సవరణ చట్టం, 1971
డి. 42వ రాజ్యాంగ సవరణ చట్టం, 1976

38. సుప్రీం కోర్టు తొలిసారి 'న్యాయ సమీక్ష' అధికారాన్ని ఏ కేసు సందర్భంగా వినియోగించింది?
ఎ. చంపకం దొరై రాజన్ Vs స్టేట్ ఆఫ్ తమిళనాడు
బి. బాబులాల్ పరాటే Vs స్టేట్ ఆఫ్ బాంబే
సి. శంకరీ ప్రసాద్ Vs యూనియన్ ఆఫ్ ఇండియా కేసు
డి. మినర్వామిల్స్ Vs యూనియన్ ఆఫ్ ఇండియా కేసు

39. ఆర్టికల్ 368 ప్రకారం జరిగే రాజ్యాంగ సవరణ చట్టాలు ఆర్టికల్, 13 పరిధిలోకి రావు అని రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్ పేర్కొంటుంది?
ఎ. ఆర్టికల్ 13(1)
బి. ఆర్టికల్ 13(2)
సి. ఆర్టికల్ 13(3)
డి. ఆర్టికల్ 13(4)

40. గోలక్‌నాథ్ VS స్టేట్ ఆఫ్ పంజాబ్ కేసులో ఏ రాజ్యాంగ సవరణ చట్టాన్ని సుప్రీం కోర్ట్‌లో సవాల్ చేశారు?
ఎ. 17వ రాజ్యాంగ సవరణ చట్టం
బి. 21వ రాజ్యాంగ సవరణ చట్టం
సి. 24వ రాజ్యాంగ సవరణ చట్టం
డి. 25వ రాజ్యాంగ సవరణ చట్టం

41. ఆర్టికల్ 368 ప్రకారం జరిపే రాజ్యాంగ సవరణ చట్టాలు కూడా ఆర్టికల్ 13 పరిధిలోకి వస్తాయని, ప్రాథమిక హక్కులను ఉల్లంఘించే విధంగా రాజ్యాంగ సవరణలు చేసే హక్కు పార్లమెంట్‌కు లేదని సుప్రీం కోర్టు ఏ కేసు సందర్భంగా కీలకమైన తీర్పునిచ్చింది?
ఎ. S.R బొమ్మై Vs యూనియన్ ఆఫ్ ఇండియా కేసు
బి. గోలక్ నాథ్ Vs స్టేట్ ఆఫ్ పంజాబ్ కేసు
సి. సజ్జన్‌సింగ్ Vs స్టేట్ ఆఫ్ రాజస్థాన్ కేసు
డి. బేలా బెనర్జీ Vs స్టేట ఆఫ్ పశ్చిమ బెంగాల్ కేసు

42. ప్రభుత్వం రూపొందించిన శాసనాల్లో ఏదైనా భాగం గాని, నియమం కాని ప్రాథమిక హక్కులకు వ్యతిరేకంగా ఉన్నప్పుడు, వ్యతిరేకంగా ఉన్న భాగం/ నియమాన్ని మాత్రమే వేరుచేసి, అది చెల్లుబాటు కాదని న్యాయస్థానం తీర్పు ఇవ్వడాన్ని ఏమంటారు?
ఎ. Doctrine of Introvert
బి. Doctrine of Individuality
సి. Doctrine of Separability
డి. Doctrine of Decode

43. మిథు Vs స్టేట్ ఆఫ్ పంజాబ్ కేసులో IPC లోని ఏ సెక్షన్ ప్రాథమిక హక్కులోని సమానత్వపు హక్కుకు వ్యతిరేకమని సుప్రీం కోర్టు తీర్పునివ్వడంతో తొలగించడమైంది?
ఎ. సెక్షన్ 302 బి. సెక్షన్ 303
సి. సెక్షన్ 304 డి. సెక్షన్ 305

44. చట్టసభలు రూపొందించిన శాసనాలు రాజ్యాంగ వ్యతిరేకమని న్యాయస్థానాలు తీర్పునిచ్చిన తర్వాత కూడా, అదే శాసనాన్ని మార్పులు, చేర్పులు చేసి శాసనంగా తీసుకువస్తే, ప్రత్యక్షంగా ఒప్పుకానిది పరోక్షంగా కూడా ఒప్పుకాదని పేర్కొనడాన్ని కింది విధంగా చెప్పవచ్చు?
ఎ. Colourable Legislation
బి. Colourable Liability
సి. Legislation with Decade
డి. Legislation Docket

45. సుప్రీం కోర్ట్ తొలిసారి Colourable Legislation గురించి ఏ కేసు సందర్భంగా పేర్కొంది?
ఎ. సజ్జనార్ రీతూ దేశాయ్ Vs స్టేట్ ఆఫ్ పంజాబ్ కేసు
బి. నారాయణ దేవ్ Vs స్టేట్ ఆఫ్ ఒరిస్సా కేసు
సి. ప్రఫుల్ల కుమార్ మహంత Vs యూనియన్ ఆఫ్ ఇండియా కేసు
డి. నందినీ సత్పతి Vs స్టేట్ ఆఫ్ ఒరిస్సా కేసు

46. Doctrine of Eclipse గ్రహణ సిద్ధాంతం గురించి సుప్రీం కోర్టు ఏ కేసులో పేర్కొంది?
ఎ. రణదేవ్ ఖుల్వాన్ Vs యూనియన్ ఆఫ్ ఇండియా కేసు
బి. బాలాజీ రాఘవన్ Vs స్టేట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కేసు
సి. భీకాజీ నారాయణ్ Vs స్టేట్ ఆఫ్ మధ్యప్రదేశ్ కేసు
డి. రాజనారాయణ్ సింగ్ Vs ఇందిరాగాంధీ కేసు

గ్రూప్-డీ, ఎస్ఐ పరీక్షల ప్రత్యేకం
పాలిటీ

47. Doctrine of Waiver హక్కులను వదులుకునే సిద్ధాంతం గురించి సుప్రీం కోర్ట్ ఏ కేసు సందర్భంగా పేర్కొంది?
ఎ. బేహరం Vs స్టేట్ ఆఫ్ బాంబే కేసు
బి. రణబీర్‌సింగ్ Vs స్టేట్ ఆఫ్ కేరళ కేసు
సి. రణబీర్ సింగ్ Vs స్టేట్ ఆఫ్ పంజాబ్ కేసు
డి. దిశా మిశ్రా Vs యూనియన్ ఆఫ్ ఇండియా కేసు

**48. రాజ్యాంగం అమల్లోకి రాకముందు చేసిన శాసనాలు రాజ్యాంగం అమల్లోకి వచ్చిన తర్వ